# ఆడదాని మనసు

లక్ష్మీ గాయత్రి



సినిమా థియేటరు ముందు నిలబడి సినిమాకి వెళ్ళడమా మానడమా అని ఆలోచిస్తున్నాడు సత్యమూర్తి. అతను కంపెనీ పని మీద ఆ వూరొచ్చి నాలుగు రోజులైంది. ఆరోజుతో పని అయిపోయింది! రాత్రి పదకొండు గంటల ట్రెయినులో బైలుదేరి తన వూరికి వెళ్ళిపోతున్నాడు. ఈ మధ్యకాలాన్ని ఎలా గడపాలా అన్నది అతని ఆలోచన. ముందుగా హోటల్లో కాఫీ త్రాగి, సిగరెట్టు కాల్చుకుంటూ బైటికి వచ్చాడు. హోటల్‌కి దగ్గరగానే వున్న సినిమా థియేటర్ చూడగానే, "ఫస్ట్ షో చూసి వెళ్తే టైము ఎటూ వుంది గదా, పోనీ సినిమా చూస్తేనో" అనిపించింది. తీరా సినిమా థియేటర్ దగ్గర కొచ్చాక, "వెధవ సినిమాలు ఎప్పుడూ చూసేవే గదా. అలా నాలుగు వీధులూ జాలీగా తిరిగొస్తే బావుంటుందేమో" అనిపించింది. చివరికి థియేటర్ ముందు నిలబడి సిగరెట్ పొగ తాలూకు తన్మయత్వాన్ని అనుభవిస్తూ, సినిమాకి వెళ్ళాలా వద్దా అన్న డైలమాలో పడ్డాడు.

ఆలోచిస్తూనే సిగరెట్ కాల్చి, పీక విసిరెయ్యబోతూ తల తిప్పిన సత్యమూర్తి షాక్ తగిలినట్టు ఖిన్నుడైపోయేడు!

ఎదురుగా సుజాత!

చంకలో పిల్లనో, పిల్లవాణ్ణో ఎత్తుకుని, తలవంచుకుని గబగబా వస్తోంది!

తను చూస్తున్నది నిజమేనా, కలా అన్నంత విభ్రమంలోంచి సత్యమూర్తి తేరుకునే సరికి సుజాత దగ్గరకొచ్చేసింది.

దగ్గరనించి మరోసారి 'ఆమె సుజాతే' అని నిశ్చయించుకోగానే "సుజా" అంటూ అప్రయత్నంగానే పిలిచేశాడు.

సుజాత ఉలిక్కిపడి తలెత్తింది!

ఎదురుగా కనిపిస్తున్న సత్యమూర్తిని చూడగానే సుజాత కళ్ళు కూడా ఆశ్చర్యంతో పెద్దవయాయి.

ఇంకా నమ్మలేనట్టు "సత్యం, నువ్వా?!" అంది.

సుజాత పలకరింపుతో సత్యమూర్తి తేరుకున్నాడు.

'సుజా' అంటూ పిలిచేశాడే గాని తీరా ఆ ముక్క నోటి నించి జారిపోయాక సుజాత తనని గుర్తు పడుతుందో పట్టదో, గుర్తు పట్టినా పలకరిస్తుందో పలకరించదో, ముభావంగా, "ఓహో సత్యమూర్తిగారా" అంటుందేమో – యిలా లక్ష అనుమానాల్తో సతమత మవుతున్న సత్యమూర్తిని ఆప్యాయతతో కూడిన సుజాత పలకరింపు హాయిగా సేద దీర్చింది.

"సుజా, నువ్వుంటున్నది యిక్కడేనా? నాకు మాట మాత్రం తెలియదు సుమా! ఇంతకీ మీ యిల్లెక్కడ? మీ ఆయన ఏం ఉద్యోగం చేస్తున్నాడు? ఈ పిల్లాడెవరు?" ఎన్నాళ్ళు గానో తన మనసులో పేరుకు పోయిన ప్రశ్నలన్నీ గబగబా అడిగేశాడు.

అతని ఆఖరి ప్రశ్నకి నవ్వింది సుజాత. "అదేం ప్రశ్న సత్యం? ఎవరి పిల్లాణ్ణో నేను ఎత్తుకుని

వస్తున్నానను కుంటున్నావా? వీడు అక్షరాలా నా కొడుకే అంది పిల్లవాడి వైపు ఆప్యాయంగా చూస్తూ

ఓహో సుజాత జవాబుకి ఏమంత ఆనందించని సత్యమూర్తి పిల్లవాణ్ణి మాత్రం పరీక్షగా చూశాడు సుజాత పోలికలో తెల్లగా బాగానే వున్నాడు కాకపోతే కొంచెం నీరసంగా వున్నాడు

అతడి చూపుల్ని గమనించినట్టు, నీరసంగా వున్నాడు కదూ' నాలుగు రోజుల్నించి జ్వరం! యివేళే కాస్త తగ్గింది! ఏం చెయ్యను, పాలా నేతా ముంచి తేల్చే శక్తిలేని వాళ్ల యింట పుట్టాడు మరి! వున్నంతలోనే అపురూపంగా పెంచుకొస్తున్నాను! అంటూ నవ్వింది సుజాత ఆనవ్వులో అనుభవిస్తున్న కష్టాల తాలూకు ఆవేదనతో బాటు భవిష్యత్తు మీది ఆశ కూడా మెరుస్తూ ఇంద్ర ధనస్సులా వెలిగింది

సుజాత కళ్లు ఒక్క నిమిషం సత్యమూర్తి వేసుకున్న ఖరీదైన బట్టల్ని పరికించి చూశాయి ఆ చూపుల్ని సత్యమూర్తి కూడా గమనించాడు

అంతలో హఠాత్తుగా ఏదో గుర్తొచ్చినట్టు, అయ్యో టైం ఆరయి పోయిందా అంది

సత్యమూర్తి తన ఇంపోర్టెడ్ వాచీలో చూసి, ఆరు దాటుతోంది' అన్నాడు

అయితే నేనిప్పుడే అలా వెళ్లి వస్తాను! ఈ వీధి చివరే వున్న డాక్టర్రే మా అబ్బాయిని చూస్తున్నాడు! గబగబా వెళ్లి చూపించేసి వస్తాను ఆరు దాటితే రష్ పెరిగి పోతుంది' అంటూ ఒక్క క్షణం ఆగి,

'నువ్వింకా వుంటావా? లోపలికి వెళ్లిపోతావా?' అంది

ఏ లోపలికి? అన్నాడు

"థియేటర్లోకి! సినిమా చూడటానికి రాలేదూ, నువ్వు? అసలింతకీ నేను అడగటమే మర్చిపోయేను! నువ్వు ఈ వూళ్లోనే వుంటున్నావా? అంది

'ఊహూఁ లేదు!" అంటూ తన వివరాలు చెప్పేడు సత్యమూర్తి

అలాగా' అయితే మరో నాలుగ్గంటల్లో వెళ్లిపోతావన్నమాట' అంది

అవునన్నట్టు తలూపేడు సత్యమూర్తి,

'నువ్వు యిప్పుడు హోటల్‌కి వెళ్లిపోతావా, ఎక్కడికేనా వెళ్తావా?

ఏం?

ఏం లేదు నువ్వు హోటల్‌కే వెళ్తానంటే, హోటల్ యిక్కడే గదా, నేను పిల్లాణ్ణి డాక్టరుకి చూపించేసి నీ రూమ్‌కి వస్తాను' మనం కాస్త వివరంగా మాట్లాడుకోవచ్చు' అంది

సత్యమూర్తి గుండె ఒక్కసారి ఎగిసి పడింది! తన ఉద్రేకాన్ని కనబడ నివ్వకుండా, నువ్వు వస్తానంటే ఎక్కడికీ వెళ్లను! రూమ్‌లోనే వుంటాను" అన్నాడు

సుజాత కృతజ్ఞతగా చూసింది "అయితే నేను తొందరగా వెళ్లి వచ్చేస్తాను' రూమ్ నెంబరెంత? అంది

'నేను దగ్గరుండి తీసికెళ్తాలే' గేటు దగ్గరే వుంటాను" అన్నాడు సత్యమూర్తి

సుజాత మరోసారి కృతజ్ఞతగా చూసి గబగబా వెళ్లింది!

సుజాత కనుచూపు మేరదాటాక మరో సిగరెట్ వెలిగించుకుని తాపీగా హోటల్ వైపు నడవసాగాడు సత్యమూర్తి

అతడి మనసు సుమారు నాలుగైదేళ్ల క్రిందటి సుజాత రూపాన్ని, ఆమెతో పరిచయాన్ని, ఆమెతో జరిగిన సంఘటనలను గుర్తు తెచ్చుకోసాగింది!

ఐదేళ్ల క్రితం సత్యమూర్తి బి ఇ పాసై ఖాళీగా వుంటున్న రోజులవి!

సత్యమూర్తి యింటికి నాలుగిళ్లవతల ఓ పెంకుటింట్లో వుండేవారు సుజాతా వాళ్లూ ఎప్పుడో ఏ పేరంటాల్లోనో కలుసుకుని 'బావున్నారా' అంటే 'బావున్నారా' అనుకునేవారు సుజాత తల్లీ, సత్యమూర్తి తల్లీ ఇక సత్యమూర్తి తండ్రికి సుజాత తండ్రి ఎలా వుంటాడో కూడా సరిగ్గా తెలీదు పై అధికారులతో మీటింగులనీ, సెండాఫ్ పార్టీలనీ, క్యాంపులనీ రాజకీయాలనీ సత్యమూర్తి తండ్రి బిజీగా వుంటే, ఈ ఒక్కగంటా మాత్రం విశ్రాంతి అని ఎందుకు పడుకోవాలి? ఈ కాస్త టైములో ఏ కొట్లోనన్నా పద్దులు రాసినా మరికాస్త సుఖంగా గడుస్తుంది' అనుకుంటూ యిరవై నాలుగు గంటలూ స్ట్రగుల్ ఫర్ లివింగ్‌తో బిజీగా వుండేవాడు సుజాత తండ్రి

అటువంటి రెండు కుటుంబాలకి వారధి సత్యమూర్తి చెల్లెలు రేణుక

"అమ్మా, ఆ పెంకుటింట్లో అమ్మాయి ఎంత బాగా పాడుతుందో! రోడ్డు మీద వెళుతుంటే వినిపిస్తుంది' అంటూ సుజాతతో స్నేహం చేసిన రేణుక సుజాత ఎంత బాగా ఎంబ్రాయిడరీ చేస్తుందో?' అబ్బ తను వేసే ముగ్గులు ఎంత బావుంటాయో అంటూ మురిసి పోతూ సుజాతని అప్పుడప్పుడు తమ యింటికి లాక్కొస్తూ వుండేది'

స్నిగ్ధంగా మంచులో తడిసిన తెల్ల గులాబీలా వున్న సుజాత కళ్లనీ, పొడుగాటి ఆమె వాలుజడనీ, ఒక్క పిడత లాంటి ఆమె పెదవుల్నీ దొంగతనంగా చూస్తుండేవాడు సత్యమూర్తి

సుజాత మాత్రం ఎప్పుడూ అనవసరపు బిడియాన్ని ప్రదర్శించేది కాదు రేణుకతో ఎంత నిర్మలంగా మాట్లాడేదో సత్యమూర్తితోనూ అంత స్నిగ్ధంగానే మాట్లాడేది ఎప్పుడైనా రేణుక మాటల మధ్యలో లేచి వెళ్లినప్పుడు మరికాస్త చొరవ తీసుకుని సుజాతతో మాట్లాడుతూ వుండేవాడు సత్యమూర్తి

ఇలా కొన్నాళ్లు గడిచే సరికి సుజాత మీది వ్యామోహం భరించ లేనంతగా పెరిగి పోయింది సత్యమూర్తికి

ప్రతి శనివారం తెలతెలవారుతూ వుండగానే సుజాత తమ ప్రక్క వీధిలోనే వున్న వెంకటేశ్వర స్వామి కోవెలకి వెళుతుందని సత్యమూర్తికి తెలుసు




## నెం. 1 గ్రాఫీ

సియోల్ ఒలింపిక్స్‌లో మూడు బంగారు పతకాలు సాధించిన అమెరికాకు చెందిన టాప్ అథ్లెట్ గ్రిఫిత్ జాయనర్ సోవియెట్ వార్తాసంస్థ టాస్ జరిపిన అభిప్రాయ సేకరణలో ఈ ఏటి మేటి అథ్లెట్‌గా ఎంపికయింది. తూర్పు జర్మనీకి చెందిన స్విమ్మర్ క్రిస్టిన్ . ఒట్టోకి రెండో స్థానం, పశ్చిమ జర్మనీకి చెందిన టెన్నిస్ రాణి స్టెఫీగ్రాఫ్‌కి మూడో స్థానం లభించాయి. మొదటి మూడుస్థానాలను మహిళలే గెలుచుకోవడంఒకవిశేషమని టాస్ అంటోంది-అంతేనాఈ ముగ్గురూ నాన్ రష్యన్‌లే కావటం మాటేమిటి?

## ఆడదాని మనసు

ఒక శనివారం పొద్దున్నే తనూ గుడికి వెళ్ళాడు!

సుజాత అప్పుడే వచ్చి ప్రదక్షిణలు చేస్తోంది!

సత్యమూర్తిని చూసి పలకరింపుగా నవ్వింది! సత్యమూర్తికి కాస్త ధైర్యం వచ్చింది!

"సుజాతా! దర్శనం అయిన తర్వాత వెళ్ళిపోకు! నీతో కొంచెం మాట్లాడాలి!" అన్నాడు ఆమెతో బాటు ప్రదక్షిణ చేస్తూ.

సుజాత ఆశ్చర్యంగా చూసింది! కాని సత్యమూర్తి ఆమె వైపు చూడకుండా గబగబా ప్రదక్షిణ చెయ్యసాగాడు!

ఇద్దరూ విడివిడిగా దైవ దర్శనం చేసుకున్న తర్వాత సుజాత సత్యమూర్తి కూర్చున్న చోటికి వచ్చింది.

ఆ తర్వాత యిద్దరికీ జరిగిన సంభాషణ వివరంగా సత్యమూర్తికి జ్ఞాపకంలేదు. కాని సారాంశం గుర్తుంది.

"సుజా, నిన్ను పెళ్ళి చేసుకోవాలని నా కోరిక!" అని సత్యమూర్తి అనగానే, సుజాతలోని కన్నెపిల్ల ముందు సిగ్గు పడింది.

సిగ్గులోంచి తేరుకుని వాస్తవంలోకి రాగానే, "అది ఎలా సాధ్యం సత్యం? మన కులాలు అంతస్తులు రెండూ వేరే నన్న సంగతి మర్చిపోతున్నావా?" అంది.

"అదంతా నా కొదిలెయ్యి! ముందు నీకు నేనంటే యిష్టమేనా చెప్పు!" అన్నాడు పెద్ద హీరోలా మొహంపెట్టి.

సుజాత సిగ్గుగా నవ్వింది. "ఇష్టమే అనుకో...." అంది నసుగుతూ.

"మరింకేం ...." సత్యమూర్తి చప్పున సుజాత చెయ్యి అందుకోబోయాడు.

సుజాత చప్పున వెనక్కి తగ్గుతూ, "నువ్వు అందమైన వాడివి. నువ్వంటే నాకు యిష్టం అంతమాత్రాన మన పెళ్ళి నిశ్చయమైపోయినట్టు కాదు సత్యం!" అంది.

సత్యమూర్తి కాస్త కోపంగా, "అంటే నా మీద నీకు నమ్మకం లేదా?" అన్నాడు.

సుజాత నవ్వింది. "మనుషుల మీది నమ్మకాలతో పనులన్నీ నిర్విఘ్నంగా జరిగి పోయేటట్టయితే ఈ లోకంలో యిన్ని కష్టాలు వుండేవే కావు! నువ్వు ముందు మీ వాళ్ళతో సంప్రదించు! అన్నింటి కంటె ముందు నువ్వొక ఉద్యోగం సంపాదించుకో! ఆ తరువాత, మీ వాళ్ళను ఒప్పించో, ఎదిరించో నువ్వు నన్ను చేపట్టడానికి సిద్ధ పడితే నేను సమస్త ప్రపంచాన్నీ ఎదిరించి అయినా నీ దగ్గరికి రావటానికి సిద్ధంగా వుంటాను!" అంది.

ఆ తర్వాత కథ మామూలే. సత్యమూర్తికి ముందు ఉద్యోగం వచ్చింది. ఆ తర్వాత అతను సుజాత విషయం యింట్లో ప్రస్తావించటం, యింటిల్లిపాది ఏడుపులు పెడబొబ్బలు, తిట్లు, శాపనార్థాలు. వ[illegible]లన్నీ పెట్టటం సుజాత విషయమే మర్చిపోయి తమ బంధువుల పిల్లనే చేసుకుంటానని సత్యమూర్తి ప్రమాణం చెయ్యటం యివన్నీ క్షణాల మీద జరిగిపోయాయి.

సత్యమూర్తి ఉద్యోగ రీత్యా వేరే ఊరు వెళ్ళిపోయాడు. వెళ్ళే ముందు కూడా సుజాతని కలుసుకోవాలని ప్రయత్నించలేదు. కొడుకు ఎప్పుడైనా శలవులకి ఆ వూరొచ్చి సుజాతని చూసే అవకాశం కూడా లేకుండా చెయ్యటం కోసం సత్యమూర్తి తండ్రి కూడా వేరే వూరికి బదిలీ చేయించుకున్నారు. తర్వాత సత్యమూర్తి పెళ్ళి కూడా రంగరంగ వైభోగంగా జరిగింది.


మళ్ళీ యిన్నాళ్ళకి చంకలో ఏణ్ణార్థం పసివాడితో సుజాతని యిలా చూడటం అపురూపమైన విషయంలా వుంది సత్యమూర్తికి.

ఈ ఐదేళ్ళలోనూ సుజాత కాస్త ఒళ్ళు చేసి మరికాస్త రంగొచ్చింది! కళ్ళలో అదే నైర్మల్యం! మొగుడు కూడా పెద్ద సంపాదనా పరుడు కానట్టు సుజాత మాటలే చెబుతున్నాయి. మనిషి వేషం కూడా సాదా సీదాగానే వుంది. మెళ్ళో పుస్తెలతాడు తప్పించి ఒంటి మీద చిన్న మెత్తు బంగారం కూడా లేదు.

ఈ ఐదేళ్ళలోనూ తనెంత మారాడో తలచుకున్నాడు సత్యమూర్తి. యిదివరకటి కంటె కాస్త ఒళ్ళు చేశాడు. చిన్న బొజ్జ కూడా వచ్చింది. మిత్రులతో పార్టీలు బాగా అలవాటయాయి. పెళ్ళాంతో దెబ్బలాడి నప్పుడూ, పెళ్ళాం పుట్టింటికి వెళ్ళినప్పుడూ, వెరైటీ కోసమని మగువ, మధువు కూడా బాగా అలవాటయాయి.

"ఐదేళ్ళ క్రితం కంటె యిప్పుడు నాకు బాగా ధైర్యం వచ్చింది!" అనుకున్నాడు సత్యమూర్తి. ఐదేళ్ళ క్రితం సుజాత చెయ్యి పట్టుకోబోయాడు గానీ యిప్పుడు సుజాత వూహించే లోగా ఆమెని తన కౌగిలిలోనే బంధించగలడు.

ఆలోచనల్లోనే హోటల్ చేరుకుని గేటు దగ్గర నిలబడ్డాడు సత్యమూర్తి. అతని ఆలోచనలు మళ్ళీ సుజాత మీదికే తిరిగాయి. సుజాత ఎందుకు వస్తానంది? ఊరికేనా? హోటల్ రూంకే వస్తానని నిస్సంకోచంగా చెప్పింది. వివరంగా మాట్లాడుతుందిట. ఏం మాట్లాడుతుంది? తన బీద మొగుడితో జీవితం ఉప్పుకారం లేని కూరలా వుండి వుంటుంది. "నిన్నే చేసుకుని వుంటే బావుండేది సత్యం!" అంటుందా?! యిందాక తననీ తన బట్టల్నీ ఎలా చూసిందో?! సుజాత మనసు ఏ కాస్త బైట పడినా, తను యిది వరకులా కాదు. యిప్పుడు సర్వస్వతంత్రుడు. సుజాతని తేలిగ్గా అందుకోగలడు. సుజాత ఒప్పుకుంటే, తను కంపెనీ పని మీద తరచూ యిక్కడికి వస్తూనే





హరిదాసు
(చిత్రం : దేవుదీక్షితులు)

# తెలుగు సంక్రాంతి

ఈరోజు
కొత్త వూపిర్లతో నవనవలాడుతూ
'నా'
ఆశల జీవ జలాలను
సంక్రాంతి విశిష్ట వైభవతను
వేనోళ్ళ చెపుతూ
గొబ్బి పాటల
జాన పద గీతాల
తెలుగింట తెలుగునాడు
తెలుగు గళము
తెలుగు బలము
తెలుగు హలము
తెలుగు కలము
పలుకు తుంది
పరవశపు సంక్రాంతి

–ఉత్పల వరదరాజా

వుంటాడాయి.... వచ్చిన ప్రతి సారీ సుజాతతో.... ఓహ్.... సుజాతకి డబ్బు యిబ్బందీ వుండదు, తనకి సుజాత మీది వ్యామోహమూ తీరుతుంది.

సిగరెట్ చురుక్కు మనటంతో ఈ లోకంలోకి వచ్చారు సత్యమూర్తి. అతడి మనసు గాలిలో తేలిపోసాగింది.

మరో పావు గంటలో సుజాత రానే వచ్చింది. "చాలాసేపు నిలబడ్డావా, అక్కడ అప్పుడే పది మంది చేరిపోయారు! వెర్రి వెధవ ఏడ్చాడు కూడాను!" అంది కొడుకు బుగ్గలు మృదువుగా నిమురుతూ.

"ఫర్వాలేదులే. రా!" అన్నారు సత్యమూర్తి లోపలికి దారితీస్తూ.

సుజాత అతని వెనకే నడిచింది.

ఇద్దరూ రూమ్ చేరుకున్నారు!

రూమ్‌బాయ్ చేత కాఫీ, బిస్కెట్లు తెప్పించాడు సత్యమూర్తి.

సుజాత కొడుక్కి రెండు బిస్కెట్లు యిచ్చాడు.

"ఇప్పుడివన్నీ ఎందుకు సత్యం ?" సుజాత మొహమాటంగా అంది.

"ఫర్వాలేదులే చాలా కాలానికి కలుసుకున్నాం కదా!" కాఫీ కప్పు సుజాత ముందుకి తోస్తూ అన్నారు సత్యమూర్తి.

సుజాత కాఫీ కప్పు అందుకుంది. "రేణుక బావుందా? పిల్లలెందరు?"

"పెళ్ళయిందా అని అడక్కుండానే పిల్లలెందరని అడుగుతున్నావే?" సత్యమూర్తి నవ్వాడు.

"పెళ్ళి ఎటూ అవుతుందని తెలుసు! మావూళ్ళో వున్నప్పుడే నిశ్చయమైందిగా...."

"ఇద్దరు పిల్లలు. హైదరాబాద్‌లో వుంటోంది!" సత్యమూర్తి చెప్పాడు.

"అది సరే, ఈ ఊరికి నువ్వు తరచూ వస్తుంటావా...."

"అఁ.... యించుమించు నెలకి రెండు మూడు సార్లు వస్తాను!"

"ఈ వూళ్ళో చాలా మంది తెలుసా నీకు?"

"ఏదో కొంతమంది తెలుసు! ఏం ఎందుకని....."

"అబ్బే వూరికే అడిగాను.... " అంటూ నవ్వేసి "రేణుకకి నేను గుర్తున్నానా. నన్నెప్పుడైనా తలుచుకుంటుందా?" అంది.

"రేణుకకి అసలు నువ్వెవరో గుర్తుంటేగా" అని మనసులో అనుకుంటూ ఆ మాట చెప్పటం యిష్టం లేక, తన పని కూడా కలిసి వస్తుందని, "రేణుక మాటకేం నేను తలచుకుంటున్నాను. నాకు గుర్తున్నావు చాలదూ...." అన్నాడు నవ్వుతూ.

సుజాత అతని వైపు సూటిగా చూసింది. "నీకు అంతగా గుర్తున్నానా?" అంది.

సత్యమూర్తి యింక సందేహించలేదు. "ఎంతలా గుర్తున్నావో చెప్పనా....." అంటూ చెయ్యి జాచ బోయేడు. అతని వూహ కంటె వేగంగా కదిలిన సుజాత మరో కుర్చీలోకి వెళ్ళి కూర్చుంటూ, ఎంత స్పీడుగా వెళ్ళిందో అంత తాపీగా, "ఐదేళ్ళ క్రితం కూడా యిలాగే తొందరపడ్డావు సత్యం!" అంది.

సత్యమూర్తి ఖిన్నుడైపోయేడు.

"నేను నీ రూమ్‌కి వస్తాననగానే నీకు లొంగి పోవటానికే నని నువ్వనుకుంటావని నాకు తెలుసు! ఈ దేశంలో ఆడది మరొక మగవాడితో ఆప్యాయంగా మాట్లాడలేక పోవటానికి కూడా నీలాంటి మగవాళ్ళే కారణం!" అంది.

సత్యమూర్తి మాట్లాడలేదు!

"నువ్వలా అనుకుంటావని తెలిసినా ఎందుకొచ్చేనో తెలుసా?"

ఎందుకన్నట్టు చూసేడు సత్యమూర్తి.

మావారు చేస్తున్నది చాలా చిన్న ఉద్యోగం! బాబు పోషణకి, మాయింటి అవసరానికి ఆయన సంపాదన చాలటం లేదు! నన్నూ, నా కొడుకునీ సుఖపెట్టాలని ఆయన సాయంత్రాలు కూడా మరో చోట రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు! మా కోసం ఆయన కొవ్వొత్తిలా కరిగి పోతుంటే నేనా వెలుగులో సుఖపడలేక పోతున్నాను!" సుజాత కళ్ళల్లో తిరిగిన నీటిని పైట కొంగుతో తుడుచుకుంది. రుద్ధమైన గొంతుని సరిచేసుకుంటూ నవ్వింది. "నేను ప్రైవేట్‌గా బి. ఎ. పాసయాను! టైప్ హయ్యర్ పాసయ్యాను. నువ్వేమో మంచి ఉద్యోగంలో వున్నావు. మీ కంపెనీలో నాకేదైనా చిన్న ఉద్యోగం యిప్పించ గలవేమో నన్న ఆశతో వచ్చాను!" అంది.

సత్యమూర్తి తలెత్తలేక పోయాడు. తన కళ్ళముందే హిమాలయమంత ఎత్తుకి ఎదిగి పోయిన సుజాత ఆ హిమ జలాలతో తన మనసులోని మాలిన్యాన్నంతటినీ కడిగి వేస్తున్నట్టుగా అనుభూతి చెందాడు.

"ఏం, సత్యం? నీకు వీలులేని కోరిక కోరానా? లేక నువ్వు కోరుకున్నది నీకు దక్కలేదని బాధ పడుతున్నావా?"

సత్యమూర్తి చప్పున తలెత్తాడు. "లేదు.... లేదు.... అంతమాటనకు....."

సుజాత నవ్వింది. "మనం మనుషులం సత్యం! భగవంతుడు వివేకమూ, మంచితనమూ, దయా, క్షమా కలబోసి సృష్టించిన జీవులం! భగవంతుడు యిచ్చిన కాళ్ళూ చేతుల్నీ వుపయోగించు కుంటున్నట్టే వాటినీ వుపయోగించు కోకపోతే యింక వాటికి, మన అస్తిత్వానికి విలువేముంది?"

సత్యమూర్తి కూడా నవ్వాడు ఈ సారి వర్షంలో తడిసిన పువ్వులా స్నిగ్ధంగా! "నిజమే సుజా! నా పలుకుబడి నంతటినీ వినియోగించి నీకు ఉద్యోగం వచ్చేలా చేస్తాను! మీ జీవితాలు మరింత సౌఖ్య వంతంగా నడిచేలా చూస్తాను! నీ స్నేహితుడిగా నీకు చెయ్యగలిగినదంతా చేస్తాను!" అన్నాడు ఆత్మ విశ్వాసంతో. ●